విద్యార్థులు వార్తా పత్రికలు చదవాలి

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

విద్యార్థులకు డిజిటల్ పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ, ఫిబ్రవరి 7 : వార్తా పత్రికలు చదవడంతో ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుస్తుందని, దీంతోపాటు ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం హన్వాడలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 10వ తరగతి విద్యార్థులకు డిజిటల్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలమూరు జిల్లాను విద్యలో నంబర్‌వన్ స్థానానికి తేవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని 8పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 265మందికి డిజిటల్ పుస్తకాలను అందజేశారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు కోసం రూ.20వేలు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్, హన్వాడ ప్రత్యేకాధికారి యాదయ్య, ఎంపీపీ బాలరాజు, ఎంపీటీసీ కల్పన, జిల్లా కో ఆప్షన్ అన్వర్, ఎంఈవో రాజు నాయక్, ఎంపీడీవో ధనుంజయగౌడ్, తాసీల్దార్ కిష్టానాయక్, మండల కోఆప్షన్ మన్నాన్, కృష్ణయ్య, నాయకులు ఉన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి కృషి

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 7: అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహబూబ్‌నగర్ అర్బన్ మండల పరిధిలోని 45 మందికి షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్బన్ తాసీల్దార్ రాధాకృష్ణ, ఆర్ఐ చైతన్య, నాయకులు ఫయీమ్, అజ్మత్‌అలీ, అవేజ్, శివప్రసాద్, శ్రీనివాసులు, మునీర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలి

స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 7 : ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని లయన్స్ భవన్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట, వారియర్స్ డిఫెన్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత ఆర్మీ కోచింగ్ నిర్వహణ కోసం కోచింగ్ హాల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ రెండో బ్యాచ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ భట్టడ్, కౌన్సిలర్ సలీం, ఆర్మీ జవాన్ ఆంజనేయులు, నగేశ్, శ్రీనివాస్‌లాహోటి, ఆత్మారాం ఎడ్మే పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

• ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, ఫిబ్రవరి 7 : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని జిల్లా, మండల విద్యాశాఖ విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం రూ.2కోట్లను విద్యాశాఖకు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దీంతో పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూర్చుకోవాలని సూచించారు. అనంతరం మండల అర్చక పురోహిత్ ఆధ్వర్యంలో పంచాంగం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పోయినవి

M/s. స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు దాని అధీకృత వ్యక్తి **T. యాదగిరి రెడ్డి, తండ్రి టి. నరసింహారెడ్డి, బోయిన్‌పల్లి** వద్ద ఆఫీస్ గల మేము సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలం, బోయిన్‌పల్లి గ్రామం యొక్క నం.లు 4944/2019 రిజిస్టర్ : SRO జడ్చర్ల, తేదీ: 26-02-2019, 11496/2009 రిజిస్టర్: SRO జడ్చర్ల, తేదీ: 12-12-2017, 10134/2010 రిజిస్టర్ : SRO కల్వకుర్తి తేదీ: 11-10-2010 కలిగిన మా ఒరిజినల్ డాక్యుమెంట్లను 20-01-2024 తేదీన పోగొట్టుకున్నాము.
ఎవరికైనా అవి దొరికితే, ఈ ప్రకటన జారీ తేదీ నుండి 15 రోజులలోగా పై అధీకృత వ్యక్తి: టి. యాదగిరి రెడ్డి గారిని సెల్: 9010029245పై సంప్రదించగలరు.
సం/- **దేవకర్ పి.**, అడ్వకేట్
ప్లాట్ నం. 180/P, త్రిమూర్తి కాలనీ, డోర్ నం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026, ఫోన్ (O):- 27055585/27716501, 27731757/27735558, మొబైల్: 9849025380

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా తెలియచేయడ మేమనగా, నా క్లయింటు శ్రీమతి వి.లక్ష్మమ్మ భర్త వి. వెంకటయ్య తన స్వంత ఇంటి నుండి అనగా సూరారం గ్రామం నుండి కోయిల్‌కొండకు ఆటోలో వెళ్ళుచుండగా తేది: 11-12-2023 నాడు తన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.17008/2019, తేది: 24-10-2019 భూమి సర్వే నెం.293/A/U1 విస్తీర్ణం 165 Sq.Yardsకి సంబంధించినది క్రింద పడిపోయినది. ఎంత వెతికిన దొరకలేదు. దానికై పోలీస్ స్టేషన్, కోయిల్‌కొండ నందు తేది: 11-12-2023 నాడు ఫిర్యాదు చేసినది. SI. కోయిల్‌కొండ పోలీస్ స్టేషన్ గారు ఫైల్ నెం.C.No.5/KKD/24, Date: 25-01-2024 Missing Certificate ఇచ్చినారు. ఎవరికైన పై తెలిపిన డాక్యుమెంట్ దొరికినచో నాకు తెలియచేయగలరు.
LAKSHMIKANTHA RAO
Advocate
1-4-143, Newtown, Mahabubnagar
Cell:9963496602

గ్రామాలు సుందరంగా మారాలి

• సహకార శాఖ జిల్లా అధికారి సుధాకర్

నవాబ్‌పేట, ఫిబ్రవరి 7: స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో గ్రామాలన్నింటినీ సర్వాంగ సుందరంగా మార్చాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార శాఖ అధికారి సుధాకర్ సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఆయాగ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగానే ప్రత్యేకాధికారి సుధాకర్ దాయపంతులపల్లి, కొండాపూర్, హాజిలాపూర్‌లో చేపట్టిన శానిటేషన్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో భద్రునాయక్, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 7 : ప్రతి ఒక్కరూ తమ ఇండ్లను ఏవిధంగా చూసుకుంటారో పరిసరాలను కూడా అదేవిధంగా పరిశుభ్రంగా ఉంచాలని తాసీల్దార్ ఘన్సీరామ్ సూచించారు. అడ్డాకులలో బుధవారం నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో తాసీల్దార్ పాల్గొని ప్రజలతోపాటు కలిసి చీపుర్లతో వీధులను ఊడ్చి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాసులు, విజయ్‌మోహన్‌రెడ్డి, భీమన్నయాదవ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఫిబ్రవరి 7 : గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి రవీందర్, తాసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం తగదు

మరికల్, ఫిబ్రవరి 7 : గ్రామాల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యం తగదని ప్రత్యేకాధికారులు అన్నారు. బుధవారం నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా బుధవారం అప్పంపల్లిలో డ్రైనేజీలను, రోడ్లను శుభ్రం చేయించారు. పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పంపల్లి ప్రత్యేకాధికారి శ్రీశైలం గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఫిబ్రవరి 7: గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పారిశుధ్య పనులను ప్రారంభించారు. గున్ముక్లలో ఉపాధి హామీ పథకం కూలీలు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో రోడ్లు ఊడ్చి పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మూసాపేట : అడ్డాకులలో వీధులను శుభ్రం చేస్తున్న తాసీల్దార్, నాయకులు

కొకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో

దేవరకద్రరూరల్(కొకుంట్ల), ఫిబ్రవరి 7 : కొకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో ఆయా పంచాయతీ కార్యదర్శులతో కలిసి గ్రామాల్లోని వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు గ్రామాల ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఫిబ్రవరి 7 : మండలంలోని గ్రామాల్లో బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. రోడ్లను, డ్రైనేజీలను శుభ్రం చేశారు. పాఠశాల, గ్రామ పంచాయతీ భవనాల వద్ద పిచ్చిమొక్కలను, గడ్డిని తొలగించారు. హరితహారంలో నాటిన మొక్కలకు నీటిని పోసేందుకు పాదులు చేశారు. పోలేపల్లిలో పంచాయతీ కార్యదర్శి శివప్రకాశ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామస్తులు ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొని రోడ్లను శుభ్రం చేశారు. కొల్లోనిమోర్ల తండాలో కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది తో పాటు తండావాసులు పాల్గొని రోడ్లను, పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, ఫిబ్రవరి 7: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీడీవో లక్ష్మీదేవి తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో పారిశుధ్యం పనులు నిర్వహించారు.

ప్రాసీడింగ్ అందజేత

భూత్పూర్, ఫిబ్రవరి 7 : భూత్పూర్ ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి 15వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎంపీటీసీలకు ప్రాసిడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 15వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.16.03లక్షలకు ప్రొసిడింగ్‌లు ఎంపీటీసీలకు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మున్నీ, వైస్ ఎంపీపీ నరేశ్‌గౌడ్, ఎంపీటీసీ ఉషన్న పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ఇసుక కోసం వినతి

మరికల్, ఫిబ్రవరి 7: గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వం వెంటనే ఆన్‌లైన్ ఇసుకను ప్రారంభించాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బీఆర్ఎస్ నాయకులు తాసీల్దార్ సునీతకు వినతిపత్రం అందజేశారు. ఇసుక ఆన్‌లైన్‌లో దొరక్కపోవడంతో రాత్రివేళ దళారులు ఇసుక దందా చేస్తూ మార్కెట్‌లో రూ.5 నుంచి 6వేల వరకు బ్లాక్‌లో విక్రయిస్తున్నారని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో మేస్త్రి కుర్మన్న, కొండయ్య, ఎల్లప్ప, కొండన్న ఉన్నారు. అనంతరం సీపీఐ నాయకుడు వెంకటేశ్ తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

పాలమూరు, ఫిబ్రవరి 7: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాడ్రన్ హైస్కూల్ విద్యార్థులకు ఎస్‌వీఎస్ వైద్య విద్యార్థులు బుధవారం దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. 10మంది విద్యార్థుల దంత లోపాలను గుర్తించి, తగిన చికిత్స కోసం ఎస్‌వీఎస్ దంత వైద్యశాలకు రావాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దత్తు, వైద్య కళాశాల విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

బకాయిలు చెల్లించాలి

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 7 : పెండింగ్ నిధులు వెంటనే చెల్లించాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి సయ్యద్ ఫరీద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆ సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవించామన్నారు. ఆర్టీసీ ఇతర ప్రభుత్వరంగ సంస్థల విశ్రాంత ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ నుంచి వస్తున్న కనీస పెన్షన్‌ను డీఏతో రూ.7,500కు పెంచాలన్నారు. సమావేశంలో ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు, మహ్మద్‌అలీ, రాఘవేంద్రరావు, పాల్, నారాయణ, మోహన్‌రెడ్డి, నాగాంజనేయులు, గోవిందమ్మ, నారాయణమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో తనిఖీలు

జడ్చర్ల, ఫిబ్రవరి 7: జడ్చర్ల మున్సిపాలిటీలోని రేషన్ దుకాణాలను బుధవారం డీఎస్‌వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. సుమారు 20 రేషన్ దుకాణాల్లో బియ్యాన్ని, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. డీఎస్‌వో వెంట ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ వెంకటేశ్వర్‌రెడ్డి, వరప్రసాద్, నాగరాజు, వెంకటేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

ప్రజాసేవలో ముందుండాలి

దామరగిద్ద, ఫిబ్రవరి 7 : పదవి ఉన్నా, లేకపోయినా ప్రజా సేవలో ముందుండాలని ఎంపీపీ బక్క నర్సప్ప అన్నారు. గతవారం పదవీ విరమణ పొందిన మండలంలోని అన్ని గ్రామాల మాజీ సర్పంచులను బుధవారం శాలువా, పూలమాలతో సన్మానించారు. గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీకి కొత్త టీచర్

మహ్మదాబాద్, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని రాంకొండ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రానికి నూతన టీచర్‌ను నియమించారు. దీంతో మండల కేంద్రానికి చెందిన ప్రియాంక బుధవారం విధుల్లో చేరారు.

యువతి అదృశ్యం

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 7 : పట్టణంలోని ఓ కాలనీలో నివాసముంటున్న శ్రీలత (19) అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం పట్టణానికి చెందిన శ్రీలత ఈనెల 5న సాయంత్రం ఇండ్లలో పనిచేసేందుకు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆమె కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం యువతి తల్లి జయమ్మ జడ్చర్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వృద్ధుడు అదృశ్యం

మహ్మదాబాద్, ఫిబ్రవరి 7: వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఏఎస్ఐ అజాంఆలీ తెలిపారు. మండలంలోని కంచన్‌పల్లికి చెందిన గుట్ట చంద్రయ్య రెండ్రోజులుగా కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం చంద్రయ్య భార్య గుట్ట అంజిలమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

కేసు నమోదు

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 7: మండల పరిధిలోని ఆలూర్‌లో అక్రమంగా బెల్టుషాపు నిర్వహిస్తున్న తిరుపతయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

గ్రామాలాభివృద్ధే ధ్యేయం

• జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

బాలానగర్, ఫిబ్రవరి 7 : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మొదంపల్లి, చిన్నరేవల్లిలో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సమస్యలు పరిష్కరిస్తానన్నారు. అంతకుముందు చిన్నరేవల్లిలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొదంపల్లిలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

రాజాపూర్, ఫిబ్రవరి 7 : రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రంగారెడ్డిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ మండలాధ్యక్షుడు నాగయ్య అధ్యక్షతన నిర్వహించిన సభకు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దుతోపాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు హన్మప్ప, ఉన్నారు.

యువతే దేశానికి స్ఫూర్తి

మద్దూర్ (కొత్తపల్లి), ఫిబ్రవరి 7 : యువతనే దేశానికి స్ఫూర్తి అని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. బుధవారం మద్దూర్‌లో జిల్లాస్థాయి డీకే అరుణమ్మ క్రికెట్ టోర్నీని ఆమె ప్రారంభించారు. స్నేహభావంతో మెలగాలని సూచించారు. అలాగే టోర్నీ విజేత జట్టుకు రూ.50వేలు, రన్నర్ జట్టుకు రూ.25వేలు అందజేయనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీకే అరుణ

సుశ్రుత ప్రజావైద్యశాలలో శస్త్రచికిత్సలు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 7: జిల్లా కేంద్రంలోని సుశ్రుత ప్రజావైద్యశాలలో అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన కార్డియాక్ సెంటర్‌ను బుధవారం ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్‌తో కలిసి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. గుండె సంబంధిత వ్యాధులకు అత్యాధునిక సదుపాయాలతో కూడిన కార్డియాక్ సేవలు అందుబాటులోకి తేవడంతో అభినందించారు. అనంతరం ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ భరత్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఈసీజీ, టుడి ఎకో, టీఎంటీ, యాంజీయోగ్రాం, యాంజియో ప్లాస్టీ, పేస్ మేకర్ చికిత్సతోపాటు ఇతర గుండె ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దవాఖాన యాజమాన్యం డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్లు ప్రతిభ, శామ్యూల్ పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణ

శ్రీవారి రథయాత్రకు స్వాగతం

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 7: లక్ష్యసాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి పాదయాత్రగా తిరుమలకు బయలుదేరిన శ్రీవారి రథయాత్రకు బుధవారం జడ్చర్లకు చేరింది. ఈ సందర్భంగా యాత్ర నిర్వాహకులు స్థానిక శ్రీగిరి అష్టలక్ష్మీ క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆచార్య కృష్ణస్వామి, బుక్కనారాయణ, బాబునాయక్, చంద్రకళ ఉన్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 7: జిల్లాలోని జెడ్పీటీసీలు తమ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ వనజగౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని జెడ్పీ కార్యాలయంలో 2024-25 ఏడాదికి సంబంధించి జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో జెడ్పీటీసీలు రఘుపతిరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, అంజలి, అశోక్‌గౌడ్, లావణ్య, కోఆప్షన్ సభ్యులు ఉన్నారు.

కాలాన్ని వృథా చేయొద్దు

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 7: పరీక్షలు సమీపిస్తున్న కారణంగా విద్యార్థులు కాలాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కృష్ణ మాచారి అన్నారు. బుధవారం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. భోజనం మెనూ, బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డెన్ రేణుక ఉన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

మిడ్జిల్, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా గీత, జాయింట్ కలెక్టర్‌గా పూజ, డీఈవోగా మేఘన, ఎంఈవోగా శ్రావ్య, హెచ్‌ఎంగా రవళి, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఈటీ పరశురాం, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాలమూరులో..

పాలమూరు, ఫిబ్రవరి 7: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీరన్నపేటలో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



మిడ్జిల్ : విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం

జేపీఎన్‌సీఈ గవర్నింగ్ బాడీ చైర్మన్‌గా తులసీ రాందాస్

పాలమూరు, ఫిబ్రవరి 7: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి డాక్టర్ తులసీరాందాస్‌ను స్థానిక జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మన్‌గా కళాశాల యాజమాన్యం బుధవారం నియమించింది. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తులసీరాందాస్ మాట్లాడుతూ ఈ కళాశాల స్వయం ప్రతిపత్తి కళాశాలగా ఏర్పడడం అభినందనీయమన్నారు. అటానమస్ కళాశాలగా ఏర్పడటం చాలా గొప్ప విషయమన్నారు. అనంతరం చైర్మన్ ఆర్‌కే రవికుమార్ మాట్లాడుతూ మంచి గురువు, సలహాదారుడు, పరిపాలన గల వ్యక్తిని గవర్నింగ్ బాడీ చైర్మన్‌గా ఎన్నుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మనోహర్‌రెడ్డి, కళాశాల కార్యదర్శి వెంకటరామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సుజీవన్ కుమార్, కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీఈ చంద్రశేఖర్ ఉన్నారు.

అర్హులందరికీ గొర్రెలు పంపిణీ చేయాలి

మాట్లాడుతున్న రాము

నారాయణపేట, ఫిబ్రవరి 7: గొర్రెల పంపిణీ కోసం డీడీలు చెల్లించిన ప్రతి కురువ, గొల్ల, యాదవులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి అన్నారు. బుధవారం ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ పార్కు వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో విడుత గొర్రెల పంపిణీ కో